PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 23-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 261 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత




- సీజేపీ ఎక్స్ ఖాతా భారత్‌లో నిలిపివేత
- వారం రోజుల్లోనే 2 లక్షల ఫాలోవర్లు
- ఇన్‌స్టాలో 14 మిలియన్లకు పైగా ఫాలోవర్స్
- బోస్టన్ యూనివర్సిటీ విద్యార్థి అభిజిత్ దీప్కే ప్రారంభం
- సీజేఐ వ్యాఖ్యల నేపథ్యంలో సటైరికల్ క్యాంపెయిన్
- సీజేపీ వెబ్‌సైట్ కూడా ప్రారంభం

2లో

## రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

### తప్పిన ప్రమాదం




- బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది
- ల్యాండింగ్ సమయంలో రన్‌వేను తాకిన విమానం తోక భాగం
- విమానంలో 186 మంది ప్రయాణికులు
- సురక్షితంగా ల్యాండ్ కావడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు
- తనిఖీల కోసం విమానాన్ని నిలిపివేసిన అధికారులు
- ఢిల్లీకి తిరుగు ప్రయాణం రద్దు

2లో

## వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ



ట్రస్ట్‌బోర్డు సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతున్న దేవాదాయశాఖ ఏసీ లలిత

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి ఓ భక్తుడు సమర్పించిన వజ్రసహిత సువర్ణ కిరీటం మాయంపై దేవాదాయశాఖ విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై దేవాదాయశాఖ అధికారులు స్పందించారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత ఆలయానికి చేరుకుని అర్చకుడి నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం ట్రస్ట్ కార్యాలయం తాళాలు, రికార్డులు అడిగారు. ట్రస్ట్‌లోని 31 మంది సభ్యులు అందుబాటులో లేమని ఫోన్‌లో సమాధానం ఇవ్వడంతో ఏసీ విస్మయం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

## బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి



2లో



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ.

## తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు




- తెలంగాణ రక్షణ సేన పార్టీపై అభ్యంతరాలకు ఈసీ అవకాశం
- జూన్ 1లోపు అభ్యంతరాలు పంపాలని సూచన
- కొత్త పార్టీ ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత
- పార్టీ వివరాలతో పత్రికల్లో బహిరంగ ప్రకటన
- బంజారాహిల్స్ చిరునామాగా నమోదు
- ఈసీ నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగింపు
- అభ్యంతరాలను ఈసీ కార్యదర్శికి పంపాలన్న సూచన

2లో

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి




- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

2లో

## నిప్పుల కుంపటిగా తెలుగు రాష్ట్రాలు..

### పిడుగురాళ్లలో 48 డిగ్రీలు



ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. జిల్లాల వారీగా నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు కింది పట్టికలో..

## హైదరాబాద్‌లో కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు మార్చాలి: వీహెచ్



హైదరాబాద్: నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కోరారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. "పలు ప్రాంతాల్లో నిజాం కాలంలో వేసిన విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయి. పాత వైర్ల వల్ల కొన్నిచోట్ల షార్ట్ సర్క్యూట్ జరుగుతోంది. ఇన్సూరెన్స్ లేని వాళ్లకు చాలా నష్టం కలుగుతోంది. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారు. దీంతో ప్రమాదాలు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చు. కొత్త వైర్లు వేసేలా భట్టి విక్రమార్క చర్యలు తీసుకోవాలి"అని కోరారు.

## విశాఖలో 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం: ఎంపీ శ్రీభరత్



ఢిల్లీ: విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జీవీఎంసీ ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్‌లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటిసరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టులు విశాఖపట్నం పట్టణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

# సంపాదకీయం

## ఆ జ్ఞాననిధులను విస్మరిస్తే వినాశనమే!

'ఉత్తమ భావాలు అన్ని వైపుల నుంచి రావాలి' అని విశ్వసించిన మన పూర్వీకులు అభివృద్ధిపరిచిన జ్ఞాన వ్యవస్థలను గుడ్డిగా ఆరాధించడమో లేదా పూర్తిగా తిరస్కరించడమో జరుగుతోంది. ఇవి ఆలోచనారహిత వైఖరులు. భారతీయ జ్ఞాన వ్యవస్థల పట్ల అటువంటి ప్రతిస్పందనలు వివేకవంతమైనవి కావని ఇటీవలి రెండు నూతన పుస్తకాలు సూచించాయి. పురాతన భారతీయుల శాస్త్రీయ విజ్ఞానాన్ని, తాత్విక భావప్రవంతిని అల్లా టప్పా గా భావించకుండా గంభీరమైన మేధో నిబద్ధతతో మనం వాటిని శోధించి తీరాలని కూడా ఆ పుస్తకాలు నొక్కి చెప్పాయి. ఈ మేధా కర్తవ్యాన్ని ఎలా చేయాలో, ఎలా చేయకూడదో కూడా అవి నిర్దేశించాయి.

భారతీయ ఉన్నత విద్యా జగత్తులో ఇప్పుడు విస్తృతంగా చర్చిస్తున్న విషయం భారతీయ జ్ఞాన వ్యవస్థలు (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్-- ఐకేఎస్). ప్రతి విశ్వవిద్యాలయమూ ఐకేఎస్ సంబంధిత సదస్సును నిర్వహించి దాని వివరాలను సచిత్రంగా, సవివరంగా తమ వెబ్‌సైట్‌పై ఉంచుతున్నది. విద్యావేత్తలూ పురాతన భారతీయ జ్ఞాన సంచయంలో ఒక వినూత్న సత్యాన్ని ఆవిష్కరించేందుకు ఆరాటపడుతున్నారు. తమ పరిశోధనా కృషి, ఐకేఎస్ మధ్య ఉన్న సంబంధాన్ని సగర్వంగా చెప్పుకుంటున్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలపై ఉన్నత విద్యా ప్రపంచంలో వెల్లివిరుస్తున్న ఈ అభిమానం సహజమైనదేనా? మేధో అంతః ప్రేరణల జనితమేనా? కాదు, కానే కాదు. ప్రభుత్వం పురికొల్పిన విద్యాసక్తి అది. పురాతన భారతీయుల జ్ఞానాన్ని ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా చేసేందుకై భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధన, బోధనను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

ప్రభుత్వం పనిగట్టుకుని ప్రోత్సహిస్తున్న భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనా కార్యకలాపాల ప్రహసనంపై తీవ్ర విమర్శనాత్మక ప్రతిస్పందనలు అనివార్యంగా వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రజల్లో 'వైజ్ఞానిక దృక్పథం'ను పెంపొందించాలని అభిలషిస్తున్నవారు పురాతన భారతీయ జ్ఞానం అశాస్త్రీయమైనదని, అర్థరహితమైనదని కొట్టివేస్తున్నారు. జ్ఞాన సంప్రదాయాలకు ప్రభుత్వం అంత ప్రాధాన్యమివ్వడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. కుల వ్యవస్థను వ్యతిరేకించేవారు బ్రాహ్మణీయ ప్రపంచ దృక్పథాన్ని సమస్త భారతీయులపై రుద్దే ప్రయత్నమే ఐకేఎస్‌ను ప్రోత్సహించడమని నిరసిస్తున్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారు నిరంకుశ పాలనా ధోరణులపై నిరసన ప్రబలకుండా అదుపు చేసేందుకే ఐకేఎస్ పేరిట మిథ్యా జాతీయ స్వాభిమానాన్ని పెంపొందిస్తున్నారని దుయ్యబడుతున్నారు. ఐకేఎస్‌కు అనుకూలంగా ప్రభుత్వం ఎంత ఎక్కువగా వాదిస్తే ప్రగతిశీల, ఉదారవాద విద్యావంతులు అంత ఎక్కువగా భారతీయ జ్ఞాన వ్యవస్థ అనే భావనను పరిహసిస్తున్నారు. ప్రభుత్వ వాదన ఎలా ఉన్నప్పటికీ ఐకేఎస్‌ను ఈ విధంగా అపహసించడం, తిరస్కరించడం తీవ్ర మేధాపరమైన, రాజకీయ తప్పిదమే అవుతుంది, సందేహం లేదు.

సరే, ఆధునిక మానవ జ్ఞానచరిత్ర తన స్వీయ చరిత్రే అని పాశ్చాత్య ప్రపంచం భావిస్తోంది. మానజ్ఞానానికి ఏకైక భండారం తమ మేధ అని పాశ్చాత్య దేశాలు మిడిసిపడుతున్నాయి. అహంకరిస్తున్నాయి. ఇది పూర్తిగా చారిత్రక అసంబద్ధం. ప్రాచ్య ప్రపంచం ముఖ్యంగా భారతదేశం ఆ అసంగతాన్ని ఎలా విశ్వసిస్తుంది? సహిస్తుంది? తాము పుట్టి పెరిగిన మాతృభూమి జ్ఞాన వనరులు, మేధో సంప్రదాయాలపై రేపటి తరాలకు అవగాహన లేకుండా చేయడం సాంస్కృతిక వినాశనానికి దారితీస్తుంది. వేల సంవత్సరాల భారతీయ సాంస్కృతిక, నాగరికతా వారసత్వాన్ని మరచిపోవడం లేదా వాటికి దూరమవడం నిస్సందేహంగా రాజకీయ తప్పిదం అవుతుంది. వలసపాలన నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న నాటి నుంచి మన మేధా సంప్రదాయాలను ఉపేక్షించామన్న గర్హనీయ వాస్తవాన్ని అంగీకరించడం ద్వారా భారతీయ జ్ఞాన వ్యవస్థలతో మన బాంధవ్యాన్ని అధునాతనం చేసుకోవడం ప్రారంభమవ్వాలి. భావాలలో స్వరాజ్య సాధనకు సంబంధించిన అజెండాలో భారతీయ జ్ఞానవనరుల పునరుద్ధరణ, పునర్నిర్మాణం అంతర్భాగమవ్వాలి. మేధోపరమైన, సాంస్కృతిక స్వీయ నిర్ణయాధికారమే నిజమైన స్వాతంత్ర్యం అనేది మనం విస్మరించకూడదు.

ఐకేఎస్‌తో సమస్య దాని మౌలిక భావన కాదు, దాని రూపకల్పనే అని చెప్పక తప్పదు భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనకు ప్రభుత్వం నిర్దేశించిన విధానం భావనాత్మకంగా లోపభూయిష్టమైనది. దానికి సమగ్ర దృక్పథం కొరవడింది. పైగా పలు కుదింపులతో దాని పరిధి సంకుచితమయింది. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ప్రాచీనకాలపు అవశేషాలుగా పరిగణించడం మొట్టమొదటి పెద్ద కుదింపు. సజీవ, చైతన్యశీల భారతీయ జ్ఞాన సంప్రదాయాలు పురాతన యుగాలలో మాత్రమే వర్ధిల్లాయా? సుదూర గతంపైన మాత్రమే దృష్టి సారించడం రెండో కుదింపు. ముస్లిం, బ్రిటిష్ పాలనా యుగాలలో సమున్నతంగా జరిగిన మేధో కృషిని ఐకేఎస్ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. జ్ఞాన వ్యవస్థలను కేవలం రాతపూర్వక గ్రంథాలకే పరిమితం చేయడం మూడో కుదింపు. వ్యవసాయం, నేత కార్మికులు, చేతి వృత్తుల వారి దైనందిన కార్యకలాపాలలో నిక్షిప్తమై ఉన్న ఆచరణాత్మక, నిగూఢ జ్ఞానాన్ని విస్మరించడం సమంజసం కాదు. గ్రామీణ సమాజాలలో నేటికీ ఆ జ్ఞాన సంప్రదాయాలు ప్రయోజనకరంగా వర్ధిల్లుతూనే ఉన్నాయి. వాటిని ఉపేక్షిస్తే నష్టం వాటిల్లేది ఎవరికి? ఐకేఎస్ పరిగణనలోకి తీసుకుంటున్న పురాతన గ్రంథాలు పూర్తిగా బ్రాహ్మణీయ మేధో సంప్రదాయానికి చెందినవే కావడం నాలుగో కుదింపు. ప్రాంతీయ, దేశీ సంప్రదాయాలను శోధించక పోవడం సరికాదు. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక పాశ్చాత్య ప్రమాణాలు, దృక్కోణాల పరంగా మూల్యాంకనం చేయడం ఒక పెద్ద పొరపాటు. ఇది సత్యావిష్కరణకు ఎలా దోహదం చేస్తుంది?

సరే, ఇప్పుడు నేను తొలుత ప్రస్తావించిన రెండు కొత్త పుస్తకాల గురించి వివరంగా నివేదిస్తాను. వాటిలో మొదటిది 2025లో ప్రచురితమైన 'భారత్ కి సారస్వత్ సాధన'. భారతీయ మేధో సంప్రదాయాలతో మనం మమేకమయ్యే మార్గాన్ని ఇది నిర్దేశించింది. రచయిత రాధా వల్లభ్ త్రిపాఠి మన కాలపు ప్రముఖ సంస్కృత విద్వజ్జుడు. సంస్కృత భాషలోని వందకు పైగా సాహిత్య, తాత్విక ఉద్గ్రంథాలకు అనువాదాలు చేశారు, విపుల వ్యాఖ్యానాలు వెలయించారు. క్రీస్తుపూర్వం 1000 సంవత్సరం నుంచి క్రీ.శ. 20వ శతాబ్ది దాకా 19 మంది మహాకవులు, మహాదార్శనికుల మేధో కృషి గురించి విపులంగా వివరించిన పుస్తకమే 'భారత్ కి సారస్వత్ సాధన'. భారతదేశంలో జ్ఞానం, సాహిత్య సృష్టి ఎలా సాగిందో త్రిపాఠి నేటి పాఠకులకు సుబోధకం చేశారు. సమాజానికి మేధస్సును, నైతికతను అందించిన మహాకవులు, దార్శనికుల రచనల పాధాన్యాన్ని, వర్తమాన ప్రాసంగికతను వివరించారు. ఈ క్రమంలో కొన్ని ఇబ్బందికరమైన సత్యాలను కప్పిపుచ్చేందుకు ఆయన ప్రయత్నించలేదు. ఇది గమనార్హం, ప్రశంసనీయం. పాశ్చాత్య సంస్కృత విద్వాంసులను గౌరవిస్తూనే వారి మేధా కృషిని నిశితంగా పరిశీలించారు. తన అభిప్రాయాలను నిష్కర్షగా తెలిపారు. భారతీయ జ్ఞానసంప్రదాయాల పట్ల తన ప్రగాఢ అభిమానాన్ని వ్యక్తం చేస్తూనే ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఐకేఎస్ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

రెండో పుస్తకం 'అల్లమ ప్రభు అండ్ శైవ ఇమాజినేషన్'. ఇది కూడా 2025లోనే ప్రచురితమైనది. భారతీయ మేధా చరిత్రలో మరొక ముఖ్యభాగమైన బ్రాహ్మణేతర, సంస్కృత భాషాయేతర సంప్రదాయాలపై ఈ పుస్తకం దృష్టి నిలిపింది. రచయిత డీఆర్ నాగరాజ్ కన్నడ మేధావి. స్వతంత్ర భారతదేశంలో సమగ్ర సాంస్కృతిక విమర్శకులలో ఆయన అగ్రగణ్యుడు. నాగరాజ్ కన్నడంలో రాసిన ఆ పుస్తకం ఆయన మరణానంతరం 1999లో ప్రచురితమయింది. రెండున్నర దశాబ్దాల అనంతరం ఆ కన్నడ పుస్తకానికి ఎన్ఎస్ గండూర్ ఆంగ్లానువాదం వెలువడింది. 12వ శతాబ్ది వీరశైవ ఉద్యమంలో ప్రముఖ వచనకారుడు అయిన అల్లమ ప్రభు గురించిన పుస్తకమిది. కవిగా, తాత్వికుడుగా అల్లమ ప్రభు విశిష్టతను వివరించడంలో భారతీయ సాహిత్య తత్వశాస్త్ర చరిత్ర రచనా రీతులు అట్టడుగు వర్గాల వారి ఆలోచనా శైలులను విస్మరించడాన్ని నాగరాజ్ విమర్శించారు. భావ చిత్రాలు, రూపకాలంకారాలతో అల్లమ ప్రభు మొదలైన అణగారిన వర్గాల విద్వజ్జుల విశిష్ట దేశీయ కల్పనా ప్రతిభను సంప్రదాయ పండితులు గుర్తించలేదని నాగరాజ్ నిక్కచ్చిగా చెప్పారు. పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాన్ని కాకుండా కశ్మీర్ తాత్వికుడు అభినవగుప్త శైవ మీమాంస సంప్రదాయాల ఆధారంగా అల్లమ ప్రభు వచనాలను నాగరాజ్ పరిశీలించి వాటికి వినూత్న భాష్యాలు చెప్పారు.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷-దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో

సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.

అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

**ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి**

**డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి**

**త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం**

**ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు**

**'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

:'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷-లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్తుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్దేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరఫున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు.

# కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ (జపీూ) ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపివేశారు. అనధికారిక పొలిటికల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన వారం రోజుల్లోనే తమ 'ఎక్స్' ఖాతాను నిలిపివేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తెలిపారు. ఎక్స్ ఖాతా నిలిపివేసే సమయానికి ఆ ఖాతాకు దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మరోవైపు, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సీజేపీకి చెందిన ఇన్‌స్టా ఖాతాను 14 మిలియన్ల మందికి పైగా ఫాలో అవుతుండటం గమనార్హం. సీజేపీ పేరిట వెబ్‌సైట్ కూడా ప్రారంభించారు. కొంత మందిని బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలోనే సటైరికల్‌గా కాక్రోచ్ జనతా పార్టీ అనే వేదిక పుట్టుకొచ్చింది. ఈ ఆన్‌లైన్ ప్రచార కార్యక్రమాన్ని అభిజీత్ దీప్కే అనే యువకుడు ప్రారంభించారు. అమెరికాలో బోస్టన్ యూనివర్సిటీలో ఇటీవలే పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఈ పార్టీలో చేరేందుకు కావాల్సిన అర్హతలు, మ్యానిఫెస్టో, విజన్‌ను తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అయితే తన వ్యాఖ్యలను మీడియాలోని కొన్ని వర్గాలు వక్రీకరించాయంటూ సీజేఐ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

**కాక్రోచ్ ఈజ్ బ్యాక్..**

కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాను నిలిపివేసిన వెంటనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ మరో కొత్త ఖాతాను క్రియేట్ చేసింది. "నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. దాంతో ఇలాంటిది ఏదో ఉంటుందని ఊహించాం. ఇప్పుడు మేం 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఎక్స్ ఖాతాను ప్రారంభించాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకుంటాం" అని సీజేపీ అభిజీత్ వెల్లడించారు. ఈ ఖాతాను క్రియేట్ చేసిన గంటలోపే 16వేలమందికిపైగా ఫాలో అవుతున్నారు.

# రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

మొదటిపేజీ తరువాయి

ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. దిల్లీ నుంచి వచ్చిన విమానం బెంగళూరు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా దాని తోక భాగం రన్‌వేను తాకింది. అయితే, సురక్షితంగా ల్యాండ్ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 186 మంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో విమానాన్ని తనిఖీల నిమిత్తం నిలిపివేశారని అధికారులు తెలిపారు. ఈ కారణంగా దిల్లీకి ఆ విమాన తిరుగు ప్రయాణం రద్దయిందని చెప్పారు.ఎయిరిండియా విమానయాన సంస్థ ఈ ఘటనను ధ్రువీకరించింది. దీనిపై దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపింది. ఈ ఘటనతో ప్రభావితమైన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. బెంగళూరులోని తమ బృందాలు అవసరమైన సాయాన్ని అందిస్తున్నాయని పేర్కొంది. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని.. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే అత్యంత ప్రాధాన్య అంశమని తెలిపింది.

**కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత**

"ఎయిరిండియా విమానం ల్యాండింగ్‌కు సమీపిస్తున్న సమయంలో.. అప్పుడే ఓ బోయింగ్ 747 విమానం టేకాఫ్ తీసుకుంది. ఆ బోయింగ్ విమానం ఇంజిన్ల ధాటికి అక్కడ విండ్ టర్బులెన్స్ ఏర్పడింది. దీంతో విమానం ల్యాండింగ్ విషయంలో సమస్య ఉత్పన్నమైంది" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ

మొదటిపేజీ తరువాయి

దాత కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఇవాళ మధ్యాహ్నంలోపు విచారణ నివేదిక అందించాల్సి ఉండటంతో .. అసిస్టెంట్ కమిషనర్ లలిత దేవస్థానంలోనే వేచి ఉన్నారు. ఆలయ కమిటీ.. దేవాదాయ శాఖ పరిధిలో లేకపోవడంతో ట్రస్టు బోర్డుపై చర్యలు తీసుకోలేకపోతున్నామని ఏసీ తెలిపారు. ఈ వ్యవహారం ముదరడంతో బంగారం తాకట్టు వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన ఖాతాలోకి తాకట్టు డబ్బులు పంపితేనే.. ఊర్లోకి వస్తానంటూ మధ్యవర్తుల ద్వారా ట్రస్టుబోర్డుకి సమాచారం అందించారు.

**కిరీటం మాయం.. వెలుగులోకి ఇలా..**

గుడివాడలోని ఆర్యవైశ్య కల్యాణ మండపానికి చెందిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి 2025 జనవరిలో మాటూరి సుబ్బారావు రూ.70లక్షల విలువైన వజ్రాలు పొదిగిన 461 గ్రాముల బంగారు కిరీటాన్ని బహూకరించారు. సుబ్బారావు ఇటీవల ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోగా కిరీటం కనిపించలేదు. ఆలయ కమిటీ నేతల్ని అడిగితే బ్యాంకు లాకరులో ఉందని చెప్పారు. మరోసారి ఆలయానికి వెళ్లి.. 'ఓసారి కిరీటాన్ని అలంకరించండి. 81 ఏళ్ల వయసు గలవాడిని, కిరీటంతో స్వామిని చూడాలని ఆశగా ఉంది' అని కోరితే.. మళ్లీ వేరే బ్యాంకు లాకరులో ఉందన్నారు. దీంతో సుబ్బారావు ఆరా తీయగా.. కల్యాణ మండపం ఆధునికీకరణకు కిరీటాన్ని కుదువ పెట్టినట్లు తెలిసి హతాశుడయ్యారు.

# బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు హైకోర్టు అనుమతించింది. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈనెల 15న వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. 16న భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు ఆయన తరఫున న్యాయవాది అనుమతి కోరారు. న్యాయవాది విజ్ఞప్తి మేరకు హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తెలంగాణ రక్షణ సేనపై

## అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు

మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 1వ తేదీలోపు చెప్పుకోవచ్చని కేంద్ర ఎన్నికలసంఘం పేర్కొంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కొత్త పార్టీ ఏర్పాటు గురించి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే 1వ తేదీన ది ఎకో ఆఫ్ ఇండియా పత్రికలో ఇంగ్లిష్‌లో, మే 3న ఆజ్ అన్న హిందీపత్రికలో బహిరంగ ప్రకటన ఇచ్చారు. అందులో పార్టీ చిరునామా, ప్రెసిడెంట్ (కల్వకుంట్లకవిత) వైస్‌ప్రెసిడెంట్ (రూప్‌సింగ్ లఖావత్), జనరల్ సెక్రెటరీ (దేవనపల్లి రామయగారి అనిల్‌కుమార్), ట్రెజరర్ (అరుణ్‌కుమార్), జాయింట్ ట్రెజరర్ (పొనుగోటి పవన్‌కుమార్)ల పేర్లు ఇచ్చారు. బంజారాహిల్స్ రోడ్డు నెం.14, సర్వే నెంబర్ 129/54లోని 8-2-316/హెచ్ ఇంటినెంబర్‌ను చిరునామాగా పేర్కొన్నారు. ఈ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలుంటే కారణాలతో సహా కేంద్ర ఎన్నికలసంఘం కార్యదర్శి (రాజకీయపార్టీల వ్యవహారాలు)కి 30రోజుల్లోపు పంపాలని ఈ ప్రకటనలో పిలుపునిచ్చారు. దీని ప్రకారం జూన్ 1వరకు అభ్యంతరాలు పంపుకోవడానికి వీలున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం తెలిపింది.

# కొడుముంజ రామప్ప ఆలయం సమీపంలో విషాదం...

- ఈతకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి
- కొడుముంజ రామప్ప ఆలయం సమీపంలో విషాదం...
- ఈతకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి



మేకార్తి దినపత్రిక మే 22 రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గుండెలవిసే తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయ సమీపంలో ఈత సరదా ఇద్దరు నవ యువకుల ప్రాణాలను బలితీసుకుంది. నీటిలోకి దిగిన వారు అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన హరిచరణ్ గౌడ్ (18), చిర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మణికంఠ (17) అనే ఇద్దరు యువకులు కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయ పరిసర ప్రాంతానికి వచ్చారు. ఈ క్రమంలోనే అక్కడ నీటిలోకి ఈత కోసం దిగారు. అయితే, ప్రమాదవశాత్తు నీటి లోతును గమనించలేకనో, లేదా మరేదైనా కారణం చేతనో వారు నీటిలో మునిగిపోయారు. సమీపంలో ఉన్న వారు గమనించేలోపే ఇద్దరు యువకులు నీట మునిగి ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వేములవాడ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను నీటి నుండి వెలికితీసి, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషాద వార్త తెలియగానే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చేతికందివచ్చిన కొడుకులు కళ్లముందే శవాలుగా మారడంతో ఆయా కుటుంబాల్లో గుండెకోత మిగిలింది. యువకుల మృతితో కొడుముంజ గ్రామంలోనూ, మృతుల స్వగ్రామాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గుండెలవిసే తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయ సమీపంలో ఈత సరదా ఇద్దరు నవ యువకుల ప్రాణాలను బలితీసుకుంది. నీటిలోకి దిగిన వారు అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన హరిచరణ్ గౌడ్ (18), చిర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మణికంఠ (17) అనే ఇద్దరు యువకులు కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయ పరిసర ప్రాంతానికి వచ్చారు. ఈ క్రమంలోనే అక్కడ నీటిలోకి ఈత కోసం దిగారు. అయితే, ప్రమాదవశాత్తు నీటి లోతును గమనించలేకనో, లేదా మరేదైనా కారణం చేతనో వారు నీటిలో మునిగిపోయారు. సమీపంలో ఉన్న వారు గమనించేలోపే ఇద్దరు యువకులు నీట మునిగి ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వేములవాడ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను నీటి నుండి వెలికితీసి, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషాద వార్త తెలియగానే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చేతికందివచ్చిన కొడుకులు కళ్లముందే శవాలుగా మారడంతో ఆయా కుటుంబాల్లో గుండెకోత మిగిలింది. యువకుల మృతితో కొడుముంజ గ్రామంలోనూ, మృతుల స్వగ్రామాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# ఇరాన్ విషయంలో తలోదారి.. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య భగ్గుమన్న విభేదాలు!



మేకార్తి దినపత్రిక ప్రతినిధి

ఇరాన్‌పై అనుసరించాల్సిన వ్యూహం విషయంలో అగ్రరాజ్యం అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్‌ల మధ్య తీవ్రమైన విభేదాలు భగ్గుమన్నాయి. ఫిబ్రవరి 28న ఉమ్మడి లక్ష్యంతో ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన ఈ రెండు దేశాలు, ఇప్పుడు తలో దారిని ఎంచుకుంటున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చలు జరిపి శాంతి ఒప్పందానికి మొగ్గు చూపుతుండగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం దాడులను పునరుద్ధరించాలని గట్టిగా పట్టుబడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా మెతక వైఖరి అవలంబిస్తుండటం పట్ల ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై ఇటీవల ట్రంప్, నెతన్యాహుల మధ్య ఫోన్‌లో దాదాపు గంటపాటు వాడివేడి వాగ్యుద్ధం జరిగినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ 'యాక్సియోస్' వెల్లడించింది. ఈ టెలిఫోన్ సంభాషణలో నెతన్యాహు చాలా నిర్మొహమాటంగా తన ఆక్షేపణలను వ్యక్తం చేస్తూ, ఇరాన్‌తో చర్చలకు వెళ్లడం ద్వారా "మీరు పెద్ద తప్పు చేస్తున్నారు" అని ట్రంప్‌ను నేరుగానే హెచ్చరించినట్లు ఆ కథనం పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ భద్రతపై ఒక ఖచ్చితమైన వ్యూహం లేకుండా అమెరికా వెనకడుగు వేయడం ఇజ్రాయెల్‌కు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోందని, దీనివల్ల ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక బంధంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# ఎత్తైన ప్రాంతాలకు శాశ్వత సాగునీరు అందించడమే లక్ష్యం.

- కేసీఆర్ హయాంలోనే తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూపకల్పన.
- రూ.110 కోట్లతో తరిగొప్పుల లిఫ్ట్ మంజూరు.
- జూలై 15లోపు ఎత్తైన ప్రాంతాలకు నీళ్లు అందేలా చర్యలు.
- దేవాదుల తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.





మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలం గండీరామారం పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్-1 పనులను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు, ఇంజినీర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతాంగ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తైన ప్రాంతాలకు శాశ్వత సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు. జనగామ, హన్మకొండ జిల్లా ల్లోని తరిగొప్పుల, చిలుపూ ర్, ధర్మసాగర్, వేలేరు, మండలాలకు సాగునీటి పరిష్కారం కల్పించేందుకు రూ.110 కోట్లతో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేయించామని తెలిపారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే అప్పటి సీఎం కేసీఆర్ తో కలిసి తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.110 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దేవాదుల పైపులైన్ ఆధా రంగా మూడు మినీ ఎత్తిపోతల పథకాలను రూపకల్పన చేసి వేలాది ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక సిద్ధం చేశామని, ఈ పను లకు 2023 ఫిబ్రవరి 27న అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. తరిగొప్పుల మండలాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో గండీరా మారం రిజర్వాయర్ ఆధారంగా రూ.63.80 కోట్లతో లిఫ్ట్-1 ఇరిగేషన్ పథకాన్ని చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. ఈ లిఫ్ట్ ద్వారా తరిగొ ప్పుల, అబ్దుల్ నాగారం, నర్సాపూర్, అంకుషాపూర్, సోలిపురం, పోతా రం, బొత్తగట్టు నాగారం, భోజ్యా తండా, జల్వాయి తండా, మానిసింగ్ తండా తదితర గ్రామాలు, తండాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. తొలి దశలో 4వేల ఎకరాలకు నీరు అందుతుందని, భవి ష్యత్తులో మరో 10 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పంపు హౌస్ వరకు అప్రోచ్ కాలువ పనులు కొనసా గుతున్నాయని, మరో రెండు నెలల్లో మొత్తం పనులు పూర్తి అవుతాయని ఇంజినీర్లు చెబుతున్నారని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూన్ 30లోపు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తాను కూడా ఇంజినీర్లు, కాంట్రాక్టర్లను జూలై 15 లోపు తరిగొప్పులలో ఇప్పటివరకు సాగునీరు అందని ఎత్తైన ప్రాంతా లకు కూడా నీళ్లు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తరిగొప్పుల మండలానికి నీళ్లు తీసుకురావడం తన అదృష్టంగా భావి స్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ పనుల కోసం నిరంతరం అధికా రులతో, ఏజెన్సీలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఈ అంశంపై చర్చిస్తున్నా మని, అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించి రిప్రజెంటేషన్ ఇచ్చామని వెల్లడించారు. గండి రామారం పంపు హౌస్ కు పోయే క్రమంలో గ్రామాల్లో వేసిన పైప్ లైన్ ను పరిశీలించడం, ఈ స్కీమ్ లో నీళ్లు చేరని కుంటలకు కూడ పరి శీలించాలని అధికారులకు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో తరిగొప్పుల బిఆర్ఎస్ మండల నాయకులు పింగిలి జగన్మో హన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ పద్మ నర్సింగ రావు, బిఆర్ ఎస్ నాయ కులు పెద్ది రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మజ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జూం లాల్, మాజీ అధికార ప్రతినిధి లింగం, తరిగొప్పుల మాజీ సర్పంచ్ ప్రభుదాస్, అబ్దుల్ నాగారం మాజీ సర్పంచ్ రమ సంపత్ రెడ్డి, సోలిపు రం సర్పంచ్ శ్రీను, నర్మెట సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కంతి ఆంజనే యులు, బొత్తల పర్రె సర్పంచ్ రవి నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి బి సి పిల్లలకు బహుమతులు అందజేత.

మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.







బచ్చన్నపేట మండలం గంగాపురం గ్రామంలో న్యూ లైఫ్ ప్రార్థన మందిరం లో సి బి సి ముగింపు కార్యక్రమం చుంచు జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా సి బి సి పిల్లలకు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, పాస్టర్ ప్రభాకర్ మరియు సి బి సి టీచర్ జ్యోతి చేతుల మీదిగా బహుమతులు అందజేయడం జరిగినది. సి బి సి టీచర్ జ్యోతి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, స్త్రీలు, పిల్లలు, స్థానికులు, తదితరులు, పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ పారిశుద్ధ కార్మికులతో సమావేశం.



మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

చేర్యాల పట్టణ పారిశుద్ధ కార్మికులతో చైర్పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు మరియు నాయకులు కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో పారిశుధ్య సిబ్బంది ,వాటర్ సప్లై సిబ్బంది, ఇతర మున్సిపాలిటీ సిబ్బంది అందరూ శ్రద్ధతో పని చేయాలని చెప్పడం జరిగింది. వారికి ఉన్న సమస్యలను కూడా తీసివేస్తామని చెప్పి చైర్ పర్సన్ అభయం ఇవ్వడం జరిగింది. మరియు పట్టణంలో బయట రోడ్లమీద చెత్త వేస్తే 1000 రూపాయల పెనాల్టీ వేయవలసి ఉంటుందని కౌన్సిలర్ చెప్పినారు, పట్టణ అభివృద్ధి కోసం పరిశుభ్రత కోసం అందరూ పనిచేయాలని కోరినారు . ఈకార్యక్రమంలో ఎస్ నాగేందర్ మున్సిపల్ కమిషనర్, జే ప్రభాకర్ మున్సిపల్ మేనేజర్, కృష్ణ సీనియర్ అసిస్టెంట్, మరియు మునిసిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# రేపు యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశం?

మేకార్తి దినపత్రిక మే 22 హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరి పాలన నిర్ణయాల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ కేబినెట్ సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది, తెలంగాణ కేబినెట్ సమావేశాన్ని ఈనెల 21 తేదీన నిర్వహించవలసి ఉండగా.. సరస్వతీ పుష్కరాలు ఉన్న నేపథ్యంలో ఈనెల 23 కు మారుస్తూ.. నిర్ణయం తీసుకుంది, కాగా..మంత్రివర్గ సమావేశాన్ని ఈసారి హైదరాబాద్‌లోని సచివాలయంలో కాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నా రు. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలతోపాటు.. పాలనా పరమైన నిర్ణయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది. రేపు 23వ తేదీన యాదగిరిగుట్టలో వేద పాఠశాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించనుండటం గమనార్హం. మంత్రివర్గ సమావేశం అంటే రాజ ధాని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్ర ప్రజలకు, పుణ్యక్షేత్రాల వద్దకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచ నలో భాగంగానే ఈ సరికొత్త ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్రంలోని ప్రముఖ ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో



కేబినెట్ భేటీని నిర్వహించడం విశేషం. ఈ నిర్ణయం వల్ల ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని తెలంగాణ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి, భావిస్తున్నట్లు సమాచారం.

# కొమురవెల్లిలో ఘనంగా లింగంపల్లి శ్రీనివాస్ కుమార్తె శ్రీవల్లి సారీ ఫంక్షన్



మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం మరియు గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్-- శోభారాణి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు మాజీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మకర్త కుమార్తె శ్రీవల్లి పుష్పాలంకరణ కార్యక్రమం కొమురవెల్లి లోని పద్మశ్రీ గార్డెన్స్ లో లో జరిగింది. కార్యక్రమానికి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ హాజరై పిల్లల జీవితాల్లో కొన్ని మర్చిపోలేని రోజులు ఉంటాయని అలాంటి వాటిని తల్లిదండ్రులు వేడుకగా చేసుకోవడం అభినందించాల్సిన అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా బంధుమిత్రులతో ఐక్యత నెలకొంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీవల్లిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు లింగంపల్లి శ్రీనివాస్ దంపతులు ఆత్మీయ స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ నిధులతో రెండు బోర్లు ప్రారంభించిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ



మేకార్తి దినపత్రిక( మే 22) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలోని (ఆమ్లెట్) మోత్కుపల్లిలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి రెండు బోర్లు ను మంజూరు చేసి శుక్రవారం రోజున గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ 4 లక్షల నిధులు కేటాయించిన కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి పండి సంజయ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరాటి కిషన్ కు ఘనంగా నివాళులు.

- ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎం.యాదగిరి.
- మాదిగ జర్నలిస్టుల సమాఖ్య సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్.



మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాటి సంతోష్ సోదరుడు మరాటి కిషన్ అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందినాడు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఏం .యాదగిరి, ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్ కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు
- మరమగ్గాల పరిశ్రమకు ఆర్డర్ల కేటాయింపు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక మే 22 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలో జిల్లాస్థాయి సభ వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు ఇందిరమ్మ చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కులు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ, ఉపాధి హామీకి కంపూటర్ల అందజేత అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, పురోగతి, అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, ఎంపీడీఓ లకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ, ఉద్యానవన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం, చైతన్యపర్చడం, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని, అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని తెలిపారు. అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు నిర్వహించామని, అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని వెల్లడించారు. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు తమిళనాడు లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు అవుతుందని, కేరళలో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగితా రాష్ట్రాలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ, బీసిల జనగణన చేశామని పేర్కొన్నారు. త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు రుణ మాఫీ చేశామని, రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. కార్మిక, ధార్మిక క్షేత్రం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనులు చేస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, గతంలో కూడా ఇచ్చామని దీంతో కార్మికులకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. మొదటి సారి చీరల ఆర్డర్ నీలి రంగు ఇచ్చామని, ఇప్పుడు ఆకు పచ్చ రంగు ఇచ్చామని తెలిపారు. వస్త్ర పరిశ్రమకు బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. రాష్ట్రం మొత్తం పంపిణి చేసే చీరలు ఇక్కడి సిద్ధం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరలు మొదట స్వశక్తి సంఘాలకు ఇచ్చామని, ఇప్పుడు అందరికి ఇస్తున్నామని వెల్లడించారు. 37 వేల మంది మహిళలకు చీరలు సిరిసిల్లలో ఇస్తామని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని, రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన భోజనం, విద్య అందిస్తామని తెలిపారు. కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒకటి వస్తాయని, ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. లో వోల్టేజి పరిష్కారానికి సబ్ స్టేషన్ల ప్రారంభించామని, నూతన వాటి నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు. రైతులు నిర్ణీత డబ్బులు చెల్లిస్తే రైతులకు విద్యుత్ కనెక్షన్, స్తంభాలు ఇస్తారని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న లూస్ వైర్లు, స్థంభాలు తొలగిస్తారని తెలిపారు. జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొత్తం 99 రోజుల కార్యాచరణ కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మొదటగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు పెట్టమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. వేములవాడ రాజన్న గుడి విస్తరణ, అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ, బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలోని అందరి సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. రానున్న అన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అల్పాహారం పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం పథకం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు, దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని వివరించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, హెవీ స్పీడ్ తో వెళ్ళడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి.. చికిత్స, కౌన్సెలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వేసవిలో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలని సూచించారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు, జిందం కళ, వైస్ చైర్మన్లు నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాజు, సబేరా బేగం, విజయ, ఆత్మ వేములవాడ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పైకి దూసుకెళ్లిన లారీ..తప్పిన పెను ప్రమాదం

- ఇరుకు రోడ్డు నిత్యం ప్రమాదాలు
- ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

మేకార్తి దినపత్రిక( మే 22) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండల కేంద్రంలో గురువారం రాత్రి పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి లోడుతో బయలుదేరిన లారీ పనగడి చౌరస్తా వద్ద మూల మలుపు తిరుగుతున్న క్రమంలో అదుపుతప్పి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఇంటి పైకి దూసుకెళ్లింది. ముందు టైరు డ్రైనేజీలో పడడంతో లారీ ఇంటి కప్పు పై ఒరిగింది. దీంతో ఇంట్లో ఉన్న వాళ్ళు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. రోడ్డుకు అడ్డంగా లారీ ఉండడంతో శుక్రవారం మండల కేంద్రానికి బస్సులు రాకుండా పోయాయి. మండల కేంద్రంలో రోడ్డు ఇరుకుగా ఉండటమే ప్రమాదాలకు కారణమని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు . ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ



పనులు చేపట్టాలని గ్రామస్తులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు నిరంతరం సహాయక చర్యలు చేపట్టారు.

# క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలి

**- వేగంగా అన్ లోడింగ్ చేయడంపై దృష్టి సారించాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



మేకార్తి దినపత్రిక,మే -22 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శుక్రవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగుతుందని, కొనుగోళ్ళు ముగిసే వరకు సంబంధిత అధికారులు అందరూ క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మిల్లులు, గోదాంలను తనిఖీ చేస్తూ సమస్యలు ఉంటే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు సేకరించిన గ్రేడ్ ఎ రకం, కామన్ రకం ధాన్యం వివరాలపై అధికారులను అడిగి ఆరా తీశారు. వర్షాలు పడితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని, తూకం వేసిన ధాన్యం బస్తాలను సరిపడా వాహనాలు సమకూర్చి వెంట వెంటనే మిల్లులకు, గోదాంలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరలించిన వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్య పెంచి అన్ లోడ్ చేయాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



మేకార్తి దినపత్రిక మే 22 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట లో ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలు

**- జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో**



మేకార్తి దినపత్రిక మే 22 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లాఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ138 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ భారతీయ సామాజిక సంస్కరణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకించి దళిత ఆత్మగౌరవ విముక్తి పోరాటాలలో హైదరాబాద్ సంస్థానానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దళిత ఉద్యమం ఉధృతంగా సాగడానికి ముందే నిజాం నిరంకుశ రాజ్యాధికా పాలనలో మగ్గుతున్న దక్కన్ ప్రాంతంలో అణగారిన వర్గాల చైతన్యానికి వేగుచుక్కగా నిలిచిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అందించిన మేధోపరమైన వారసత్వాన్ని సామాజిక తాత్వికతను వర్తమాన సామాజిక రాజకీయ సంక్షోభాల నేపథ్యంలో పునార్మల్యంకనం చేసుకోవడానికి ఒక అమూల్యమైన అవకాశం కావాలి అని అన్నారు భాగ్యరెడ్డి వర్మ కేవలం ఒక సామాజిక కార్యకర్త మాత్రమే కాదు ఆయన ఒక గొప్ప పరిశోధకుడు పాత్రికేయుడు మరియు రచయిత జగన్మిత్ర మండలి 19౬6 మాన్య సంఘం 1911 తదుపరి ఆది ఇందు సోషల్ సర్వీస్ నీకు వంటి సంస్థలను స్థాపించి దళితులలో విద్యా విప్లవానికి సాంస్కృతిక పునర్జీవనానికి చిత్రలేఖనం సాహిత్య సృష్టి కుష్టిపట్టువంటి అనేక శరీరక మేధోపరమైన రంగాలలో వారిని ప్రోత్సహిస్తూ ఇతరులకు ఏమి తీసుకొని ఆత్మ స్థైర్యాన్ని నింపుతూ నంది పలికారు జ్ఞానమే విముక్తికి మార్గమని నమ్మినాయన దళితుల కోసం ప్రత్యేకంగా ఆది హిందూ గ్రంథాలయం ఏర్పాటు చేశారు ప్రచార సాధనంగా భాగ్య సాగర్ అనే పత్రికను స్థాపించి ఆ తర్వాత దానిని ఆది హిందూ పత్రికగా మార్చి తన ఉపన్యాసాలను వ్యాసాలను ప్రజలలోకి తీసుకెళ్లి 1934 ఖమ్మం ఆంధ్ర మహాసభ కాన్ఫరెన్స్లో ఆయన చేసిన ప్రసంగం ఒక మేధోపరమైన విస్ఫోటనం ఇందులో ఆయన అగ్రవర్ణాల ద్వంద్వ నీతిని ఎండగడుతూ ఇలా ప్రసంగించారు 1917లో విజయవాడలో జరిగిన ప్రథమ ఆంధ్రదేశ పంచమ సభకు అధ్యక్షత వహిస్తూ దశాబ్దాలుగా దళితులపై రుద్దపడిన పంచమా అనే పదం వేదాలలో గాని పురాణాల్లో గాని లేదని అది కేవలం అగ్రవర్ణాల స్వార్థపూరిత సృష్టి అని చరిత్రక శాస్త్రీయ ఆధారాలతో నిరూపించారు భాగ్యరెడ్డి వర్మ 138 కేవలం ఒక వార్షిక ఉత్సాహం కాకూడదు అది ఒక లోతైన సామాజిక ఆత్మ పరిశీలన సమయంగా మారాలి నేటి ప్రజాస్వామ్య యుగంలో మరింత శక్తివంతమైన ప్రేరణగా ఉపయోగపడాలని తెలుగు రాష్ట్రాల్లోని మాల సామాజిక వర్గం ఇతర దళిత సంఘాలు తమ అంతర్గత సమస్యను పరిష్కరించుకొని విభేదాలను వీడి భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగించాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాల సమాజానికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎగదండి స్వామి జిల్లా నాయకులు నల్ల రాజ్ కుమార్ దోసల రాజు మద్దెల బాలరాజు నాందేడ్ మనోజ్ కుమార్ తుమ్మల శ్రీకాంత్ శ్రీలత అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# విజిట్ టు ద మ్యూజియం బస్సు ప్రారంభం

**- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




మేకార్తి దినపత్రిక మే 22 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 23 వ తేదీ వరకు యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు కొనసాగుతున్నాయి . ఇందులో భాగంగా విజిట్ టు ద మ్యూజియం ఎట్ కరీంనగర్ లో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరలి వెళ్లే ఆర్ టీ సీ బస్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, జగన్ మోహన్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా యువజన, క్రీడల శాఖా అధికారి ఎ.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో నర్సాపూర్ ఏడీఈ

మేకార్తి దినపత్రిక మే ప్రతినిధి



నర్సాపూర్ విద్యుత్ శాఖ ఏడీఈ రమణా రెడ్డి రూ. 25వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి విషయంలో రైతు వద్ద లంచం డిమాండ్ చేయగా, సదరు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఈ మేరకు శుక్రవారం నాడు ఏసీబీ అధికారులు విద్యుత్ కార్యాలయంపై దాడులు నిర్వహించి, ఏడిఈ రమణారెడ్డి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పూర్తి వివరాలు ఏసీబీ అధికారులు విలేకరుల సమావేశంలో వెల్లడిస్తామని తెలిపారు.

# జిల్లాలో అక్రమ మట్టి రవాణాపై పోలీసుల కొరడా.

**- అక్రమ మట్టి రవాణాపై 19 కేసులు నమోదు, 45 వాహనాలు సీజ్.**
**- అనుమతిలేని అక్రమ మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా.**
**- అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించండి.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



మేకార్తి దినపత్రిక మే 22 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

అనుమతి లేకుండా మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈసంవత్సరం ఇప్పటివరకు అక్రమ మట్టి రవాణాకు సంబంధించి మొత్తం 19 కేసులు నమోదు చేసి, 45 వాహనాలను(27 ట్రాక్టర్లు,11 తిప్పర్స్, 07 జేసిబి లు) సీజ్ చేసినట్లు వెల్లడించారు.అక్రమ మట్టి రవాణాపై పోలీసుల వరుస దాడులు కొనసాగిస్తూ కేసులు నమోదు చేయడం, వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.గడిచిన వారం రోజులలో జిల్లాలో అక్రమ మట్టి రవాణాపై నిర్వహించిన డ్రైవ్ వివరాలు.తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 టిప్పర్లు, 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# మరాటి కిషన్ కు ఘనంగా నివాళులు.

**- ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎం.యాదగిరి.**
**- మాదిగ జర్నలిస్టుల సమాఖ్య సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్.**

మేకార్తి దినపత్రిక మే 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాటి సంతోష్ సోదరుడు మరాటి కిషన్ అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందినాడు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఏం .యాదగిరి, ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్ కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ ల్లో 15,982 ఖాళీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్!

మేకార్తి దినపత్రిక,మే 22 హైదరాబాద్ మే 22 ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులైన మహిళలకు త్వరలో తీపి కబురు చెప్పనుంది, అంగన్ వాడీ కేంద్రాల్లో భారీ స్థాయిలో 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తుంది, ఈ ఏడాది లోగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టు ల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనునున్నారు.అంగన్‌వాడీలలో కొంతమందికి ప్రమో షన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు. ఈ మేరకు 2025-2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుంటున్నారు.2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణన లోకి తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో హెల్పర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేస్తున్నా రు. వీరిలో టీచర్లు, వర్కర్లు ఉన్నారు.. అంగన్‌వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి. కొంతమందికి వేరే శాఖలలో శాశ్వత ఉద్యోగాలు రావడంతో ఖాళీలు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో 22.33శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి.త్వరలో శిశు సంక్షేమ శాఖ విద్యార్థతలు, నియామక విధానంపై క్లారిటీ ఇవ్వనుంది. ముందుగా అంగన్ వాడీలలో కొత్త నియా మక విధానానికి ఆమోదం తెలిపి.. ఆ తర్వాత జిల్లాల వారీ గా నోటిఫికేషన్లు విడు ద చేయనున్నారు. అయితే అంగన్‌వాడీ ల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటుగా 9వేల కేంద్రాలకు కరెంట్ కనెక్షన్లు, 7,700 వేల కేంద్రాలకు మరుగుదొడ్డి, మరో 5 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆర్వో ప్లాంట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తారు. 3,300 కేంద్రాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. వెయ్యి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు. మొ త్తం మీద తెలంగాణ సర్కార్ ఈ ఏడాది అంగన్‌వాడీల్లో కొత్త కళ తీసుకురానుంది.

## లింగన్నపేట గ్రామంలో రాధాకృష్ణ శర్మ గారి స్వగృహంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక మే 22 గంభీరావుపేట మండల రిపోర్టర్

తెలంగాణ సంస్కృతీ రక్షణ...?పూర్వం మన పితృదేవతలు చేసిన పుణ్యఫలం వల్లే భగవంతుడి దయతో ఇంతటి మహత్కార్యాన్ని విజయవంతం చేసే భాగ్యం దక్కిందని రాధా కృష్ణ అన్నారు. గంభీరావుపేట మండలం లింగన్న పేట గ్రామం లో రాధా కృష్ణ శర్మ గారి స్వ గృహం లో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమం లో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధ కృష్ణ మాట్లాడుతూ ఎందరో గొప్ప పండితులు సైతం ఈ పవిత్ర కార్యంలో పాలుపంచుకునే అవకాశం లభించింది.?ఒకప్పుడు తెలంగాణ ప్రాంతమంతా రజాకర్ల అరాచకాలతో, ముస్లిం పాలకుల చేతుల్లో చిక్కుకుని ఉండిన రోజుల్లో... హిందూ ధర్మానికి, భారతీయ సంస్కృతికి తీవ్రమైన ఆటంకాలు ఎదురయ్యాయి. భారతదేశ సంస్కృతిని ప్రతిబింబిస్తూ నుదుటన బొట్టు పెట్టుకున్న మనిషి కనిపిస్తేనే ప్రమాదకరంగా మారిన అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సనాతన ధర్మాన్ని, వేద శాస్త్రాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా నిలిచింది.?అలాంటి అల్లకల్లోల సమయాల్లో తెలంగాణ ప్రాంతమంతా వేద శాస్త్రాన్ని, సంస్కృతిని బలంగా నిలబెట్టడంలో కొందరు మహానుభావులు అపారమైన కృషి చేశారు. ప్రస్తుత గంగవరం ఆంజనేయ శర్మ గారు లాంటి గురువర్యుల మార్గదర్శకత్వంతో పాటు, ఈ ఉద్యమం వెనుక ఇద్దరు ప్రముఖులు ముఖ్య భూమిక పోషించారు. వారిలో శివంపేట శాస్త్రి గారు వేద పాఠశాల రూపంలో ఈ ధర్మ రక్షణకు వెన్నుముకగా నిలబడగా, మాణిక్య పట్టణ స్వామి గారు ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించిన ముఖ్య కార్యకర్తగా నిలిచారు.?రజాకర్ల కాలంలో అత్యంత కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, వీరంతా కలిసి తెలంగాణ ప్రాంతంలో వేద శాస్త్రాన్ని, హైందవ సంస్కృతిని సజీవంగా నిలబెట్టారు. అందుకే ఈ రోజు తెలంగాణ ప్రాంత చరిత్రను తలచుకున్నప్పుడు, ఎంతోమంది ప్రముఖులు ఇక్కడికి వచ్చినప్పుడు ఈ మహోన్నతమైన త్యాగాలను, ధర్మ రక్షణ కోసం జరిగిన పోరాటాలను ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటారని అన్నారు.

# ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచాలి.

**- పనిస్థలాల్లో ఉపాధి హామీ కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ అంకిత్**

మేకార్తి దినపత్రిక



లక్ష్మీదేవిపల్లి : హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఏం ఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో కార్మికులకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పని సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచి గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చూడాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాస్టర్ కార్డు లు పరిశీలించి ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు, పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని, నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సర్పంచ్ కంగాల అంజలి డిఆర్డిఓ విద్యాచందన, తాసిల్దార్ శిరీష, పంచాయతీ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే ఇందూర్ పత్రిక ప్రత్యేక కథనం..

**-మైనర్ బాలికపై అఘాయిత్యం**
**-కామాంధుడికి 20 ఏళ్ల జైలు శిక్ష!**
**-కామారెడ్డి ఫాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పు**
**-లక్ష రూపాయల జరిమానా**
**-ఢిల్లీ నుంచి బాలికను సురక్షితంగా రక్షించిన పోలీసులు**
**-సాంకేతిక ఆధారాలతో నిందితుడి ఆటకట్టించిన తాడ్వాయి ఖాకీలు**

మేకార్తి దినపత్రిక



పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి, లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి కామారెడ్డి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కఠిన శిక్ష విధించింది. తాడ్వాయి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ రహీం (20)పై నేరం రుజువు కావడంతో, కామారెడ్డి జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి వరప్రసాద్ గురువారం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు.ఢిల్లీలో గుర్తించి రక్షించిన పోలీసులు 2022 ఆగస్టు 5న పాఠశాలకు వెళ్లిన బాలికను నిందితుడు మాయమాటలతో కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు రప్పించి, అక్కడి నుంచి ఢిల్లీకి తీసుకెళ్లాడు. బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో బాలిక ఆచూకీ కనుగొని, ఢిల్లీలో ఆమెను సురక్షితంగా రక్షించారు.పక్కా సాక్ష్యాలతో బలమైన చార్జ్‌షీట్ బాధిత బాలిక వాంగ్మూలం, వైద్య పరీక్షల నివేదికలు, సాంకేతిక ఆధారాలు తదితర కీలక సాక్ష్యాలను పోలీసులు సమగ్రంగా సేకరించారు. అనంతరం నిందితుడిపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద బలమైన చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం స్పష్టంగా రుజువు కావడంతో కోర్టు కఠిన శిక్ష విధించింది.పోలీస్ బృందానికి ఎస్పీ అభినందనలు బాధితురాలికి న్యాయం జరిగేలా కృషి చేసి, నిందితుడికి శిక్ష పడేలా సమర్థంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి డీఎస్పీ ఏ. శ్రీనివాసులు, ప్రస్తుత డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె. శేషు, సూర్యప్రసాద్, తాడ్వాయి ఎస్‌హెచ్‌వో వై. నరేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ టి. సాయిబాబులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.మైనర్ బాలికలపై జరిగే నేరాల విషయంలో చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసిందని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి.

# టీజీ-ఈఏపీసెట్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన ముక్రమ్ అహ్మద్‌కు షబ్బీర్ అలీ అభినందనలు


మేకార్తి దినపత్రిక



తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం సచివాలయంలోని తన కార్యాలయ ఛాంబర్‌లో కామారెడ్డికి చెందిన టీజీ--ఈఏపీసెట్ (వ్యవసాయ ఒ ఫార్మసీ విభాగం)లో రాష్ట్ర స్థాయిలో ఓవరాల్ ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థి ముక్రమ్ అహ్మద్‌ను ఘనంగా అభినందించారు. టీఎంఆర్ఈఐఎస్‌కు చెందిన ముక్రమ్ అహ్మద్ 150.17 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ప్రతిభ, కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత విద్యతో పాటు వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన మైనార్టీ ఇతర విద్యార్థుల ప్రతిభను కూడా షబ్బీర్ అలీ ప్రశంసించారు.అస్మా జుబిన్ బైపిసి-2 విభాగంలో రాష్ట్ర ద్వితీయ ర్యాంకు, షారికా ముస్కాన్ బైపిసి -2లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, హురాయా దిల్సాత్ ఎంపీసీ-1లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, ఆయేషా సిద్ధిఖా బైపిసి-1లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, అఫియా తబ్బుస్సుమ్ బైపిసి -1లో రాష్ట్ర నాల్గవ ర్యాంకు సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో ఇదే పట్టుదలతో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# రెవెన్యూ సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహణ..

మేకార్తి దినపత్రిక



వివిధ కేడర్‌లలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందికి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 38 ప్రకారం సీనియారిటీ ఆధారంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో నాయబ్ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డింగ్ అసిస్టెంట్లకు సంబంధించిన స్థానాల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సీనియారిటీ ప్రాతిపదికన ఉద్యోగులకు పోస్టింగ్‌లు కేటాయించారు.ఈ కార్యక్రమంలో ఏ.వో. వరప్రసాద్‌తో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com